# హంస గమన

చదరంగం ఆడటంలో లీనమయిపోయిన మేము—

ఏడుపుమొఖం, ఈడుపుకాళ్లూ—పెట్టుకొచ్చిన రామాన్ని చూసి—రెండు నిమిషాలు ఆశ్చర్యపడి "ఎందు కిలా ఉన్నాడు చెప్మా" అని మరో రెండు నిముషాలు ఆలోచించి "పోనీయ్! మన కెందుకు" అని మరుక్షణం మనసులో అనుకుని—మళ్లీ ఆట ధోరణిలో పడ్డాం!

"అవతల తోటి మిత్రుడు అలో లక్షణా" అని అఘోరిస్తూంటే—మీకు ఆట లేమిట్రా? నా గోడు కాస్త వినండ్రా? ఆఖరిసారిగా దమ్ము లాగి—సిగరెట్టు పీకను అవతలకు విసిరి పారేసి—విషాదవదనంతో నాటకంలోని డైలాగును వాడిన రామాన్ని చూసి — ఆట నాపుచేసి—వాడి దగ్గరగా వెళ్లి "ఏమి కష్టం కలిగిందిరా నా చిట్టి తండ్రీ? చెప్పుకుంటే సగం బాధ తగ్గుతుందంటారు. అదేదో మాకు చెప్పి—నీ బాధను మమ్మల్ని పంచుకోనీయరా!" అంటూ ఆదే ధోరణిలో మొదలుపెట్టాడు హనుమంతు—

"నన్ను ఇబ్బందిపెట్టకురా బాబా
పచ్చి మంచినీళ్లయినా తాగట
ఇంతకూ ఆ హంసగమన ఎవ

"ఫేస్ పౌడరుతో కళకళలాడే—రూపాయ కా
మొఖం—ఈవిధంగా కళావిహీనమయి—నయ
నంత చిన్న దయిందంటే—వీడు మళ్లీ ఏ అమ
గారి మనసో హరించి—పోనీ! అపహరించిన

గాన్పట్టుచున్నది!"—అంతవరకూ ఒకమూల
ఛైర్‌లో పడుకుని—డిటెక్టివ్ నవల చదువు
అవధాని—సాభిప్రాయంగా తన అభిప్రాయ
వెల్లడి చేశాడు.

"ఆ ఏడుపేదో అసలు వాడ్ని ఏ
కుండా—మధ్యలో నీ ఏడుపేమిటోయ్!'
ధాని మాటలకు విసుక్కున్నాడు హనుమంతు
"ఏడిశావు లేవోయ్!" అని ఎవరికీ




ూా!" అన్నాడు ప్రేమ ఉచ్చులోపడి
ం మానివేసిన రామం తన మిత్రునితో.
ను? ఆ మిత్రుని పాచిక ఎలా పారింది...

'సంత
గాపై
్మయి
న్నగా
ఈజీ
తున్న
హాన్ని
వీయ
—అవ
చబడ

కుండా—లోపల—హనుమంతుని మనస్ఫూర్తిగా తిట్టుకుని—మళ్ళీ—డిటెక్టివ్ నవలలో తల దూర్చాడు—అవధాని.

మేము నలుగురమూ—రెండేళ్ళనుంచీ ఒకే రూమ్‌లో ఉంటున్నా—హనుమంతుకూ అవధానికీ—ఒక్క నిముషం పడదు. ఇటుప్రక్కన అవధానీ—అటు ప్రక్కన హనుమంతూ ఉన్నారని మనం వూహించుకుని (వాళ్ళుండక్కరలేదు) ఇద్దరి మధ్యనా—నాలుగు పచ్చగడ్డి పరకలు తెచ్చివేస్తే భగ్గున మండిపోవటం తథ్యం! అందుకని వాళ్లిద్దరినీ మాట్లాడుకోనియటానికి మాకు భయం.

"అసలింతకీ ఏమయిందో చెప్పరా? కొత్తగా



రిలీజయిన సినిమాకు టిక్కట్టు దొరకలేదా ? లేకపోతే హొటల్ అయ్యరు భోజనం అరువు పెట్టనన్నాడా ? అదీ కాకపోతే ఆమధ్య నువ్ పత్రికకు పంపిన వ్యాసం ఏదైనా తిరిగి వచ్చిందా ? అంటూ రామాన్ని బుజ్జగిస్తూ — వాడి ఏడుపుకు కారణం తెల్సుకోవటం కోసం శతవిధాల ప్రయత్నిస్తున్నాడు హనుమంతు.

"మరేమీ లేదురా ! ఫస్ట్ ఇయర్‌లో చేరింది చూడు! ఇంజనీరుగారి రెండో అమ్మాయి సుగుణ లేదూ ?"—

"ఎవరా సుగుణా ? ఏమాకథ ?" ఎగిరి ఒక్క గంతులో రామం ప్రక్కకు వచ్చాడు అవధాని — డిటెక్టివ్ నవల నవతల పారేసి.

"అదేరా ! XYZ 4003 కారులో వస్తుంటుంది—ఆ అమ్మాయికి "హంసగమన" అని జానియర్సంతా బిరుదు కూడా యిచ్చారు—"

ఆ అమ్మాయి గురించి వీడు ఇంత భోగట్టా తీశాడంటే ఏదో కుంభకోణం జరిగే ఉంటుం దనుకున్నాను నేను—

"ఆ అమ్మాయికి ఏం జరిగింది ?" ఖంగారు పడిపోతూ అడిగాడు హనుమంతు!

"ఆ అమ్మాయిని చూడగానే నాకు అదేదో కలిగిందిరా లోపలా ! అదేమిటో తెల్సుకోవాలని మన కాలేజీ డాక్టరుకు జబ్బు లక్షణాలన్నీ చెప్పి—జబ్బేమిటని అడిగాను. దాని పేరు ప్రేమ—అంటే లవ్—హిందీలో మొహబ్బత్—అంటారనీ, చాలా జాగ్రత్తగా పత్యం చేయాలనీ చెప్పాడు! మీరంతా సహకరిస్తే ఈ జబ్బు నయం కావటం—ఈ రామిగాడ్కి ఆ మూడు ముళ్ళా పడటం కూడా జరుగుతుంది" రామం తన ఉపన్యాసాన్ని చాలించేసరికి హనుమంతు లేచాడు.

"ఒరేయ్ ! రామం! దిగులుపడకు! అభయ మిస్తున్నాను—ఆనాడా హనుమంతుడు ఆ శ్రీరామచంద్రునికి సీతనువెదకి తెచ్చినట్లుగా—ఈనాడీహనుమంతుడు—నీవు వలచిన సుగుణను తెచ్చి—నీకు పెళ్లి చేసెదను గాక!" అంటూ దీవించాడు.

"అట్లు జరిగిన మరుక్షణం శ్రీమాన్ ఇంజనీరుగారు—ఆఫీసు సిబ్బందీపరివార సమేతుడై విచ్చేసి — వరుని చుట్టూ "జీవసమాధి" కట్టటాన్కి "టెండర్స్" ఇవ్వగలరు జాగ్రత్త!" వెంటనే అందుకున్నాడు అవధాని—

"ఆ నిటలాక్షుండే ఎత్తివచ్చినన్ రానీ!" అంటూ తన గానమధురిమను చవిచూపించబోయే హనుమంతుని ఆపుచేసి—మళ్ళీ ఆటలోకి దించేసరికి అయిదు నిమిషాలు పట్టింది.

రాత్రి ఎనిమిది గంటలకు భోజనాలు చేసి—సిగరెట్లు ముట్టించి—పక్క బట్టలూ, పుస్తకాలూ తీసుకుని డాబామీదకు చేరుకున్నాం! ప్రీ యూనివర్శిటీ నుంచి కలసి మెలసి చదువుకున్న మేం నలుగురమూ బి. ఎ. లో చేరగానే—"కంబైన్డ్ స్టడీస్" కు వీలుగా ఉండటం కోసం అయిదు గదులున్న ఒంటిస్తంభం డాబా నొకదానిని మూడు పాతికలకు అద్దెకు తీసుకుని—చీకూ చింతా లేకుండా కాలక్షేపం చేస్తున్నాం. ఈ సమయంలో—ఉండి ఉండి ఒక చిక్కు సమస్యను తెచ్చిపెట్టిన రామాన్ని తిట్టుకుంటూ పుస్తకం తెరచాను. హనుమంతు మాత్రం తల గోక్కుంటూ—ఆలోచిస్తున్నాడు. అవధాని హనుమంతుకు ఆమడ దూరంలో కూర్చుని కూనిరాగం తీస్తున్నాడు. అసలు—అవధానీ—హానుమంతూ ప్రీ యూనివర్శిటీ చదివేటప్పుడు ఆప్తమిత్రులు ! ఒక్కడు అన్నం తింటే చాలు—రెండోవాడి కడుపు కూడా నిండిపోయేటంత కలసి మెలసి ఉండేవారు. కానీ—బి. ఏ. ఫస్టియర్‌లో కాబోలు—అవధాని తను హృదయపూర్వకంగా ప్రేమించి, మనః ఫలకంమీద చిత్రించుకున్న కాలేజీ మేట్ శ్యామలను—ఒకరోజున హనుమంతు వెంబడించి—తదనంతరం పలకరించి—అదీ చాలక ఎకనామిక్సు నోట్సు అడిగి తీసుకున్నాడట! ఆ రాత్రే తాను తెచ్చిన నోట్సును అవధానికి చూపించి తానూ శ్యామలా వచ్చే వేసంగి శలవల్లో మ్యారేజీ చేసుకునేందుకు ఒక ఒడంబడిక చేసుకున్నట్లు కూడా చెప్పాడట హనుమంతు ! అప్పటినుంచీ వాళ్ళిద్దరూ బద్ధవిరోధులయిపోయారు. శ్యామల మాత్రం కాలేజీలో పేరుమోసిన క్రికెట్ ఆటగాడ్ని రిజిష్టర్ మ్యారేజి చేసుకుని — చదువుకు స్వస్తిచెప్పి ఇద్దరు పిల్లల తల్లయినా వీళ్లిద్దరి మధ్యా ఏర్పడిన వైరుధ్యం పోనేలేదు. రామం మాత్రం ఇటువంటి విషయాల దరిమిలాకి పోయేవాడు కాదు! నిజానికి రామంలో — ఒక అందమైన అమ్మాయిని ప్రేమించటాన్కి కావలసిన — రూపం, గుణం, ధనం అన్నీ ఉన్నాయ్! రామం — వాళ్ళ తల్లితండ్రులకు ఒక్కగా నొక్క కొడుకు — ఎంత తిన్నా కరుగని ఆస్తి! పైగా — ఖర్చుపెట్టేదానికి రెండింతలు ఆస్తి ఏదో రూపంగా వచ్చి కలసేది రామం తండ్రికి. ఇక అందంలో మన్మథుడు కాకపోయినా—చూడగానే ఆకర్షింపబడే గుణం ఉంది. చలాకీగా మాట్లాడటం — కాలేజీ డ్రామాల్లో పాల్గొనటం, వచ్చిన హిందీ సినిమా నల్లా మొదటిరోజు — మొదటి ఆట — మిత్రబృందంతో సహా మొదటి క్లాసులో కూర్చుని చూడటం — ఇవన్నీ రామం హాబీలు ! అప్పుడప్పుడు క్లబ్బులో పేకాటకు వెళ్లేవాడే కానీ—ఆడపిల్లలతో ప్రేమాయణానికి మాత్రం దిగేవాడు కాదు! అలాంటి రామం — ఈనాడు ఒక అమ్మాయిని ప్రేమించి, ప్రేమభిక్ష ప్రసాదించమని ఆక్రోసిస్తుంటే హనుమంతు అభయ మిచ్చాడు! నిజానికి రామం పరిస్థితి నాకూ జాలి కలిగించింది. నేను కూడా వాడికి—నా చేతనయిన సహాయం చేయటాన్కి నిశ్చయించుకున్నాను. నాలుగు రోజులలో జరుగబోయే — కాలేజీ వార్షికోత్సవాలలో 'డిబేటు' పోటీ ఏర్పాటు చేయబడిందన్న విషయం నాకు అంతలోనే గుర్తుకొచ్చింది. "వివాహమూ — ప్రాధాన్యతా!" అనే విషయం పై డిబేట్ నేర్పాటు చేసింది కాలేజిలోని సాహిత్య కళాశాఖ. డిబేట్లలో పాల్గొని వాదించటం అంటే సుగుణకు చాలా ఇష్టమని నాకు తెలుసు. బహుశా సుగుణ పాల్గొనవచ్చు కూడా అనుకున్నాను. మర్నాడే పోటీదారుల జాబితాలో రామం పేరు చేర్పించి — అదే శీర్షికమీద పత్రికకు పంపటాన్కి వ్రాసి—ఫెయిర్ చేయటాన్కి బద్ధకించి—అలాగే ఉంచేసిన వ్యాసాన్ని తీసి — రామానికిచ్చి డిబేట్‌లో చదవమన్నాను!

"నన్ను ఇబ్బంది పెట్టకురా బాబూ!" అన్నాడు ప్రేమ ఉచ్చులోపడి పచ్చిమంచినీళ్లయినా తాగటం మానేసిన రామం....

"ఇది నీ మంచికేరా ! ఆ ఏడుకొండలవాడు మేలు చేస్తే మళ్లీ ఈ రోజుకు నీ పెళ్లి కుదరదూ !" అన్నాను వాడి భుజం తడుతూ.

"ఎవరితో ?" కించిత్ అనుమానంగా అడిగాడు రామం!

"ఇంకెవరితో ! నువ్ వలచిన రంభ లేదూ ? అదే—హంసగమన—ఉరఫ్ సుగుణాదేవితో !"

అమాంతంగా—అయిదున్న రడుగుల మనిషీ — మరో రెండితలై నన్ను గట్టిగా కౌగిలించుకుని—

"ఒరేయ్ ! మూర్తీ ! నీకు పుణ్యముంటుంది. సుగుణకు—నాచేత మూడు ముళ్ళా వేయిస్తే—నీ మేలు మరచిపోనురా ! ప్రతిరోజూ భోజనం చేసే ముందూ—పడుకునేముందూ—నీ రూపు వర్ణించుకుని నీ నామసంకీర్తనలు చేసుకుంటానురా !—అంతే కాదు—మాకు పుట్టబోయే మొదటి పిల్లాడికి నీ పేరే పెట్టుకుంటాము" అంటూ నా మెడల్ని చుట్టేసుకున్నాడు! వాడికి ధైర్యం చెప్పి డిబేట్‌కు తయారు కమ్మన్నాను. దానివల్ల ఏమి లాభం జరుగుతుందో తెలియక తికమక పడ్డారు మిత్రులు! రామం తండ్రి విశ్వనాథంగార్కి—రామం అంటే ప్రేమే అయినా కుర్రాడి పెళ్లి విషయంలో కొన్ని అభిప్రాయాలున్నట్లుగా ఆ మధ్య వచ్చినప్పుడు—మాటల సందర్భంలో తెలియజేశారు! ముందు ఆయన్ని దారిలోకి తీసుకురావాలి! ఆలోచనలో పడ్డాను నేను!

* * *

"ఆడిటోరియం అంతా విద్యార్థి విద్యార్థునులతో, ఆహ్వానితులైన ప్రేక్షకులతో కిటకిటలాడిపోతోంది. "వివాహమూ — ప్రాధాన్యతా" గురించి విద్యార్థులు ఒక్కొక్కరే—తమతమ అభిప్రాయాలను చెప్పుతున్నారు వేదికమీద నుంచొని,

క్లాసులో అంతా నవ్వి ఆపిన తరువాత ఒక కుఱ్ఱాడు ఏదో ఆలోచిస్తూ పెద్దగా నవ్వాడు.

మాస్టారు:-ఏమిరా! అందరూ ఆపివేసిన తరువాత నవ్వావెందుకురా?

కుఱ్ఱాడు:-నేను ఆపిన తరువాత మళ్లా అంతా నవ్వుతారనండీ!

రావ్ (వాల్తేరు)

"పెళ్ళంటే మూడు ముళ్ళు కాదు! మూరేళ్ళ పంట" అంటారు పెద్దలు! వివాహమనేది ఒక పవిత్రమైన బంధం! అనాదినుంచీ వివాహానికి ఒక ముఖ్యమయిన స్థానముంది! ఎన్నో సంవత్సరాలుగా—అజ్ఞాతంగా ఉండే ఒక అబలను—అందరి సమక్షంలో — పవిత్రమయిన సూత్రమును తాళిగా ఆమెకు కట్టి తన జీవిత రథానికి సారథిగా చేసుకోవటమే వివాహం!

మన జీవితానికి తోడు నీడగా ఉంటూ—సంసార సాగరంలో చీకటివెలుగుల్లా వచ్చే ఎత్తుపల్లాల లాంటి కష్టసుఖాలను తలవత్తి ఎదుర్కొనటం గృహస్థాశ్రమాన్ని స్వర్గతుల్యంగా చేసుకుని—ఇద్దరూ ఒక్కరుగా కాలం గడపాలన్నది—వివాహంలో ముఖ్య ఉద్దేశ్యం!" ప్రేక్షకుల హర్షధ్వానాల హడావుడిలో రామం రెండు నిమిషాలు వూపిరి పీల్చుకున్నాడు! ఒక చేత్తో మైకు పట్టుకొని వేరొకచేత్తో ముఖాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ ముందు వరుసలో కూర్చున్న సుగుణను హఠాత్తుగా చూశాడు. అంతవరకూ రామంవైపే చూస్తున్న సుగుణ తన చూపుల్ని మరల్చుకుంది. రామంలో ఆనందమూ—ఉద్రేకమూ—ఎక్కువ కాబోయే సమయంలో—అతని దృష్టి—సుగుణ ప్రక్కన కూర్చున్న ఇంజనీరుగారిమీద — తరువాత — ఆయన మునివేళ్లతో సవరించుకుంటున్న మీసాలమీద పడింది! కాస్త తమాయించుకుని—హనుమంతు తెచ్చియిచ్చిన కలర్ సోడా త్రాగి మళ్లీ మొదలుపెట్టాడు!

'ప్రతి విద్యార్థీ కూడా — వివాహమంటే కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాల్ని మనసులో ఉంచుకోవాలి! తమ కాళ్లపై తాముగా నిలబడి, తా మాశించిన అంతస్థు అందుకున్న పిదపనే వివాహం చేసుకోవాలి. మన తల్లిదండ్రులు—తమ బాధ్యతలను ఒదిలించుకునేందుకు మనకు పెళ్లిచేసి—మనకు బాధ్యతలను అప్పగిస్తే మనం సహించకూడదు! "వివాహో విద్యానాశాయ" అని పెద్దలు చెప్పనే చెప్పారు కనుక విద్య సంపూర్తి అయేవరకూ వివాహం చేసుకోకూడదు! వరకట్న పిశాచి బారి నుండి తప్పించుకోలేక తమ సంసారాల్ని పాడు చేసుకుంటున్న మధ్య తరగతి మానవుల వద్ద నుంచి—మన తల్లిదండ్రులు కట్నాల రూపంలో—లాంఛనాల రూపంలో—సాధ్యమైనంత వరకూ తీసుకోవటం మీకు సువిదితమే! దాన్ని చదువుకున్న మనమంతా నిరసించాలి!" అంటూ—అరగంటసేపు ఏకధాటీగా ఉపన్యాసం దంచేసిన రామం—ఆనాటి డిబేట్‌లో 'ఫస్టు' వచ్చాడు. అతని తరువాత ఉపన్యాసాన్నిచ్చిన సుగుణ ఫస్టు ప్రైజు గెలుచుకుంది. ఆఖర్ని ఇంజనీరుగారు బహుమతులు పంచిపెడుతూ—"నీ వంటి కుర్రాళ్ళు డిస్ట్రిక్టుకు ఒక్కరుంటే చాలోయ్! దేశం బాగుపడుతుంది" అంటూ రామాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఆ తరువాత రామం—సుగుణా—ఒకర్నొకరు చూపులతో పలుకరించుకోవటం ఎవరూ గమనించక పోయినా—నేను మాత్రం చూసి సంతృప్తిపడ్డాను!

* * *

"దీనివల్ల నా కేమీ ప్రయోజనం కనబడ లేదురా!" అంటూ నిట్టూర్చాడు రామం—ఆ రాత్రి మా అందరి దగ్గరా!

"కనబడకపోవట మేమిటి నీ మొఖం! నువ్ అటు ఇంజనీరుగారి దృష్టిలో — ఇటూ సుగుణ దృష్టిలో పడ్డావ్! ఇంతవరకూ నా ప్రయత్నం సఫల మయిందనే చెప్పొచ్చు! ఇక నడిపిస్తాను చూడు!" అన్నాను రామం వెన్ను చరుస్తూ!

నేను చెప్పిన ధైర్యానికి వాడికి కడుపు నిండిపోయింది కాబోలు — అన్నం తినటం మానేసి—కూజాలో చల్లని నీళ్ళ కాసిని త్రాగి పడుకున్నాడు.

మర్నాడు—వర్జ్యం లేకుండా చూసి—ఒక ఉత్తరం వ్రాసి — రామం తండ్రికి పోస్ట్ చేశాను! తిరుగుటపాలో రామం తండ్రి విశ్వనాథంగారు పెట్టె,

---

కౌన్సిల్ ఓటింగుకు నిలబడిన ఒకవ్యక్తి తన గొప్పతనమును, తను గెలిచినట్లయితే ప్రజలకు చేయగల సహాయములన్ను, ఏకరువు పెట్టి తుదకు "మీ రెవరినైతే మంచివారుగా భావించెదరో, వారికే మీ ఓట్లు వెయ్యండి" అనెను. అంత ఆ సభకు హాజరయిన సభ్యులలో చాలమంది లేచి "అయితే మీరిచ్చిన ఇరవై రూపాయలు మీ కివ్వవలసిందేనా?" అన్నారు ఏకకంఠంతో.

మహమ్మద్ మొద్దిన్‌ఖాన్
(రాజమండ్రి)

---

బెడ్డింగుతో సహా విచ్చేశారు. అనుకోకుండా వచ్చిన ఆయన్ని చూసి రామం, తదితర మిత్రులూ ఆశ్చర్యపోయారు. మామూలుగా అతిథి సత్కారము లన్నీ చేశాము మేము. స్నానంచేసి — భోజనం ముగించి—డాబామీదకు చేరుకున్నాం రాత్రి! "ఏమోయ్ .... మావాడు ఇలా చెడిపోతూంటే—తోటి మిత్రులు కదా—కాస్త వాడ్ని మందలించి—నాకో కార్డుముక్క వ్రాసి పారేస్తే మీ సొమ్మేమన్నా పోతుందనుకున్నారా?" అని ప్రశ్నించారు విశ్వనాథంగారు మా అందర్నీ చూస్తూ. వచ్చే నవ్వును ఆపుకున్నాను నేను—రామం ఉక్కిరిబిక్కిరి అయి—'ఏమిటీ ప్రళయం?' అని చూస్తూంటే "నువ్ భయపడకురా అబ్బీ! ఇది మన నాటకంలోని ఒక ఘట్టం!" అన్నట్టుగా వాడికి సంజ్ఞ చేసేసరికి—వాడు తల దించేసుకున్నాడు!

"ఇంతకీ ఏం జరిగిందండీ?" అన్నాడు అవధాని ఖంగారుగా.

"జరుగవలసిందంతా జరిగిపోయింది! ఎవరో సుగుణట — ఉత్తరం వ్రాసింది. వీడు ఆ అమ్మాయిని నమ్మించి మోసం చేశాడట—పెద్ద కుటుంబంలోంచి వచ్చిన తన గతేం కావాలి అంటూ—ఇంత పొడుగున వ్రాసింది....ఇంత చదువు చదివి వీడు నా పరువు తీసేట్టున్నాడు!" అని నిట్టూర్చారు విశ్వనాథంగారు.

ఇక నేను పోషించవలసిన పాత్రకు సమయం ఆసన్న మయిందని ఉపక్రమించాను! "వీడు ఆ మధ్య రాత్రనక పగలనక తిరుగుతూంటే ఏమిటో అనుకున్నాను సుమండీ — సుగుణను లవ్ చేశాడన్న మాట! పోనీలెండి బాబయ్యగారూ — తంతే బూరెల బుట్టలో పడ్డట్టు — వెళ్లివెళ్లి ఇంజనీరుగారి అల్లుడు కాబోతున్నాడు!" అని రామంవైపు తిరిగి "మరి సుగుణను పెళ్లి చేసుకోవటాన్కి ఆమెకేం తక్కువరా? 'అందవిహీనఅందామంటే గతవారం జరిగిన "బ్యూటీ కంటెస్ట్"లో ఫస్టు వచ్చింది. ఇక ఎక్స్ట్రా కర్రికుల్యర్ యాక్టివిటీస్ విషయమంటావా — మొన్న జరిగిన పాటల పోటీలో సెకండు ప్రయిజు విన్నరన్న సంగతి తెలిసిందే కదా! ఇక డబ్బుకి లోటులేదు.—మరి ఆమెను మోసం చేయటాన్కి కారణం?" అని ప్రశ్నించాను. నా ప్రశ్నతో వాడు—బిక్కముఖంతో—ఉక్కిరిబిక్కిరయిపోయి — గ్రుక్క తిప్పుకుందుకు ప్రక్కనున్న కూజాలోవి గ్రుక్కెడు నీళ్ళ త్రాగాడు! హనుమంతు ఇదంతా కనిపెట్టి—"బహుశా మీరు ఒప్పుకోరేమోనని భయంతో—" అని అనబోయేంతలో విశ్వనాథంగారు అందుకుని "ఇందులో నా ఒప్పుదలేముందోయ్? కాపురం చేసేది వాడా — నేనా? ఏదో మా క్కావలసింది—గుణం, కులం" అన్నారు.

"అసలా అమ్మాయికి ఏం తక్కువండీ? కులం మన కులమే .... తాహత్తు అంటారా — మనకన్నా ఆర్థికంగా అంతో ఇంతో ఉన్నవారే! ఎటొచ్చీ—ఇంజనీరుగారు ఒప్పుకోవాలి గానీ—" అంటూ నీళ్ళ నమిలాడు అవధాని.

"సరే! రేపు ఆలోచించి ఆయనతో మాట్లాడుదాం!" అంటూ ఆనాటికి సభ చాలించి విశ్రాంతి కుపక్రమించారు...పెనుతుఫానులా వచ్చి ప్రళయాన్ని సృష్టిస్తారేమో ననుకున్న విశ్వనాథంగారు విశ్రాంతి తీసుకోవటాన్కి ఉపక్రమించటంతో నాకు కాస్త వూపిరి పీల్చుకుందుకు అవకాశం లభించింది!

* * *

మర్నాడు పది గంటలకు రామంతో కాలేజీకి వెళ్లమని చెప్పి—నేను విశ్వనాథంగార్ని తీసుకుని ఇంజనీరుగారు బంగళాకు బయల్దేరాను. అప్పుడే భోజనంచేసి ఆఫీసుకు వెళ్లటాన్కి డ్రెస్ చేసుకుంటున్నారు ఆయన!

లోపలకు వెళ్లగానే "నమస్కారమండీ!" అన్నాం

(47-వ పేజీ చూడండి)

ేము. ప్రతి నమస్కారం చేసి—కుర్చీలు చూపించా ాయన మాకు.

"మీరు మా దగ్గరకు వచ్చి మా అమ్మాయిని ు అబ్బాయికి చేసుకోండి" అని అడగవలసింది ోయి—మావాడు చేసిన పొరబాటుకు మేమే—మీ దగ్గరకు రావలసి వచ్చింది" అంటూ కూర్చు న్నారు విశ్వనాధంగారు.

"ఏం చేశాడు మీవాడు ? పొరబా టేమిటి ? ాకు అర్థం కావటంలేదు—తిన్నగా చెప్పండి!" న్నారాయన అయోమయంగా.

"ఇది చూస్తే అంతా మీకే తెలుస్తుంది! ు అమ్మాయి నాకు వ్రాసిన ఉత్తర మిది" ంటూ కోటు జేబులోంచి ఒక కవరు తీసి ఇంజ ిరుగార్కి అందించారు విశ్వనాధంగారు. ఆయన ది చదువుతున్నంతసేపూ ఆయన ముఖ కవళికల్ని మనిస్తూ కూర్చున్నాను నేను. పూర్తిగా చదివే ప్పటికి ఆయన ముఖం నల్లబడింది. చేతి ుమాలుతో చెమట తుడుచుకున్నాడు ఆయన!

"ఇంతకీ మీ అబ్బాయి ఎక్కడున్నాడు ?" అని డగల్గా డెలాగో.

"అదేనండీ ! నాలుగు రోజుల క్రితం కాలేజి ిబేట్‌లో వివాహం గురించి మాట్లాడి మీచేత న్ను ప్రయిజు పొందాడు". "అన్నట్లు అతని ోటో ఒకటి నాదగ్గరే ఉంది"...అంటూ నా పర్సు ుంచి రామం ఫోటో ఒకటి తీసి యిచ్చాను.

(౪౬-వ పేజీ తరువాయి)

ఫోటోలో రామాన్ని సులువుగానే ఆనవాలు పట్టా రాయన.

"జరిగిపోయిందేదో జరిగిపోయింది. విశ్వనాధం గారూ, మీరూ కూడా పరువు ప్రతిష్ఠల్ని గడించి పెద్దమనుషులుగా చలామణి అవుతున్నారు. ఇంతవరకూ గుట్టుగా సాగినదాన్ని ఇప్పుడు మాత్రం రట్టు కెందుకు ఈడ్చుకోవాలి ? ఏదో పెద్దలు మీరిద్దరూ ఒక రాజీకి వచ్చి—వాళ్లిద్దరకూ ఆ మూడుముళ్లూ వేయిస్తే బాగుంటుంది". లోపల ఒకమూల భయంతో నరాలన్నీ బిగుసుకు పోతున్నా — ధైర్యంచేసి అనగలిగాను. చిన్నవా ణ్ణయినా నా సలహా—వాళ్లిద్దరికీ నచ్చింది.

అంతలోనే పైనుంచి పుస్తకాలు తీసుకుని కాలేజీకి వెళ్లే ప్రయత్నంలో క్రిందకు దిగుతున్న సుగుణను పిలచారు ఇంజనీరుగారు. "ఏవమ్మా ? నీకు ఇతన్ని పెళ్లి చేసుకోవటం ఇష్టమేగా" అని సూటిగా ప్రశ్నించారు...ఉత్తరం గొడవ ఎక్కడ వస్తుందో అని బిగుసుకుపోయాను నేను. వాకిట్లో తలుపు దగ్గర నుంచుని అంతా వింటున్న రామం-సుగుణకు కనబడేలా వచ్చి "నీకు పుణ్య ముంటుంది ఒప్పుకోవూ" అన్నట్లు దీనంగా చూసి ఒక నమస్కారం పెట్టాడు. సుగుణకు నవ్వూ, సిగ్గూ ముంచుకొచ్చాయి. "మీ ఇష్టమే నా యిష్టం అంటూ—గబగబా వెళ్లిపోయి తనకోసం రెడీగా ఉన్న కారులో కూర్చుంది. అక్కడే నిలబడి కొంత జపం చేస్తున్న రామం నాకు కృతజ్ఞతతో గుడ్‌బై చెప్పి—అదే కారులో వాడూ ఎక్కేసరికి నాకు ఆశ్చర్య మేసింది.

*   *   *

ఈ సంఘటన జరిగిన రెండు నెలలకు—ఇంజ నీరుగారి కనిష్ఠ పుత్రిక సుగుణకు రామంతో వివాహం సలక్షణంగా జరిగిపోయింది. ఆ సందర్భంలో మా మిత్రులందరకూ టీపార్టీ యిస్తూ—రామం—నన్ను మెచ్చుకుని—నావల్లనే తనకు—తావలచిన కన్యతో వివాహం అయినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. నేను వాడి కృతజ్ఞతకు సమాధానం చెబుతూ—ఆనాడు నేను సుగుణ రాసినట్లుగా—ఒక లెటర్ వ్రాసి విశ్వనాధంగార్కి పోస్టు చేసిన దగ్గర నుంచి జరిగినదంతా చెప్పాను! అంతా విని "సుగుణ హేండ్ రయిటింగ్ నీ కెలా తెలుసు ?" అని ప్రశ్నించాడు అవధాని.

"డిబేట్‌లో సుగుణ కూడా పే రిచ్చింది. ఆ పేరు ప్రక్కన సుగుణ సంతకం పెట్టింది. ఆ సంతకంలోని అక్షరాల పొందికను చూసి అనుక రించాను. దేవుని దయవల్లా—రామం చేసుకున్న అదృష్టంవల్లా—నా ప్రయత్నం ఫలించింది. మొత్తానికి హంసగమనను వివాహం చేసుకున్న రామాన్ని అభినందిస్తున్నాను" అంటూ రామం దగ్గర సెలవు తీసుకుని బయట పడ్డాను మిత్రద్వయంతో! ★

---

ాతిబొమ్మల్లా చూస్తూ నిలబడిపోయారు.

"రాధా" గట్టిగా అరిచాడు సూర్యనారాయణ.

"నాకీపెళ్ళి యిష్టంలేదు నాన్నా" అంది ఖచ్చి ంగా.

సూర్యనారాయణలో ఉద్రేకం పొంగుకొచ్చింది. బగబా రాధదగ్గరకు వెళ్ళి చెంప ఛెళ్ళుమనిపిం ాడు.

ఈ దృశ్యం చూసిన రమణ, శివంలు ఎగిరి వక్క ంటులో వీధిలోపడ్డారు.

రాధకళ్ళవెంట కన్నీళ్ళు ముత్యాల్లా రాలిపోతు న్నాయి. చేత్తో చెంప అదిమిపట్టుకుని "ఏమైనా ాకీపెళ్ళి యిష్టంలేదు నాన్నా!" అంది గద్గది ంగా.

సూర్యనారాయణగారు మళ్ళీ చెయ్యెత్తారు.

ఆ చెయ్యి ఆమెచెంపని చేరకముందే గోపాలం రుగెత్తుకువచ్చి పట్టుకున్నాడు.

రాధ వక్క ఉదుటున లోపలికి వెళ్ళిపోయింది. ుందరమ్మ ఈ ప్రపంచంతో సంబంధం లేనట్లు చేతనంగా వుండిపోయింది.

గోపాలం "ఏమిటి బావా! చిన్నపిల్ల ఏదో తొందర ఉ అంటేమాత్రం చెయ్యిచేసుకుంటారా !" ంటూ సావిట్లోకి త్రోసుకొచ్చాడు.

# కుదిరిన పెళ్లి

(19-వ పేజీ తరువాయి)

మందరమ్మగారు అప్పటికి తేరుకుని గదిలోకి వెళ్ళింది.

"ఏదో బావగారూ! అమ్మాయి చిన్నతనంవల్ల అంటోంది. ఇంకా పెళ్ళి ఎనిమిదిరోజు లుందిగా ! నెమ్మదిగా చెప్పిచూడండి. మేం వస్తాం" అన్నాడు శివరామయ్య.

"అక్కర్లేదు బావగారూ! దాని విషయం ఏదో యిప్పుడే తేల్చేస్తాను" అంటూ సూర్యనారా యణగారు రాధ గది గుమ్మంవైపు నడిచారు. గోపాలం గూడా బావగార్ననుసరించాడు.

"అవునమ్మా! మామయ్యని చేసుకుంటే మాత్రమేం? వాళ్ళు చదువుకున్నారన్నమాటే గాని వాళ్ళలో మానవత్వం నకింతైనావుందా! సంతలోవున్న పశువుకన్నా హీనంగా చూశారే ! వాళ్ళిష్టమైన ప్రశ్నల కన్నిటికీ నేను సమాధా నాలు చెప్పానే, మరి నా ప్రశ్నలకి వాళ్ళు జవాబు చెప్పగలరా! అదే నేనడిగితే ఏమయ్యేది? అన్నింటికీ నేను తలూపాలనే పద్ధతేవుంటే నన్నింతవరకూ ఎందుకు చదివించారు? నాలో విజ్ఞానాన్ని ఎందుకు పెంపొందించారు? అదీగాక వాళ్ళకీ మామయ్యకీ వున్న తేడా అల్లా చదువులోనేగదా! అయినా చదువు విషయంలో నాకులేని పట్టింపు మీకెందుకు ? మనసులు కలవని మనుష్యులతో జీవితం గడపడం కంటే చావటం మేలు. అదే నా కోరిక."

ఈ మాటలు విన్న రాధతండ్రి అప్రయత్నంగా గోపాలాన్ని చూశాడు. గోపాలం తలవంచుకున్నాడు.

పైపంచతో ఆనందభాష్పాలు తుడుచుకుంటూ వీధి వసారాలోకి వచ్చిన సూర్యనారాయణగార్ని చూసి "ఏం బావగారూ అమ్మాయి ఒప్పుకుందా!" ఆదుర్దాగా ప్రశ్నించాడు శివరామయ్య. పదివేలు ఎక్కడపోతాయోనన్న ఖంగారు స్ఫురిస్తోంది ఆ మాటల్లో!

"ఆ!" అన్నాడు సూర్యనారాయణ.

"అయితే ముహూర్తంవేళకి తరలివస్తాం" అన్నాడు.

"అందరూ వద్దు బావగారూ! మీ రొక్కరూ వచ్చి మదర్పిత చందనతాంబూలం స్వీకరించండి. ఈలోగా మీకొక క్రొత్త శుభలేఖపంపుతాం" అన్నాడు.

శివరామయ్య అంతా గ్రహించి "వస్తా" అంటూ వీధి గుమ్మంవైపు నడిచాడు.

"ఉంటాం బావగారూ!" అన్నాడు సూర్యనారాయణగారు వీధిలోకివచ్చి సాగనంపుతూ. ★